# ‘మిర్చి రైతులకు ‘చంద్రన్న చేయూత’ మరో దగాకోరు చర్య’



రైతాంగ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న కా॥ ఝాన్సి

**పాలువాయి, 24-4-17 :**

రైతుకూలీసంఘం(ఆం.ప్ర.) జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం పాలువాయి జంక్షన్‌లో అమ్మవారి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యవక్తగా వచ్చిన రైతుకూలీసంఘం రాష్ట్ర అధ్యక్షులు కా॥ సింహాద్రి ఝాన్సీ ‘రైతాంగ సమస్యలు - గిట్టుబాటు ధరలు, పెట్టుబడులు, రైతుల అప్పులు, ఆత్మహత్యలు - పాలకులు, ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలపై’ చర్చ నిర్వహించి సంఘం అవగాహనను వివరించారు. రైతాంగ కార్యకర్తల నుండి వివరాలు అడిగి తెలుసు కున్నారు. మిర్చి పంట ఎక్కువగా వేయడం వల్ల ధరలు పతనమయ్యాయని పాలకులు, ప్రభుత్వాలు చెపుతూ అసలు కారణాలను మరుగునపరుస్తున్నారని ఆమె అన్నారు. చంద్రన్న చేయూత ద్వారా 1,500/- పరిహారం యివ్వడం రైతును వంచించడమేనని, వాటికి కూడా 15 రకాల పత్రాలు అడగడం రైతులను రోజుల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పుకోవడం, ఆచరణలో రిక్తహస్తం చూపించడానికేనని రైతులకు 12 వేల రూ॥ మద్దతు ధర ప్రకటించాలని, 28-4-17న మిర్చి రైతుల సమస్యలపై ఆందోళన నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 80 మంది రైతు కార్యకర్తలు, సంఘ జిల్లా అధ్యక్షులు కా॥ యస్. లక్ష్మారెడ్డి; జిల్లా కార్యదర్శి కా॥ పి. కోటేశ్వరరావు, జిల్లా నాయకులు రాంబాబు, భాస్కర్, పద్మ, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

ooooo